లోనికొస్తున్న మూర్తి విచిత్రంగా గాల్లో తేలిపోతున్నవాడిలా కనిపించాడు మధుకర్‌కి.

“ఏరా ఇడియట్. ఇంతసేపా?”

తలకెక్కడంతో, ఏం మాట్లాడుతున్నాడో తెలీడంలేదు మధుకర్‌కి.

“అదికాదు భాయ్. మనవాడు ఏదైనా తలచుకుంటే చేస్తాడన్నానా, చేసుకొచ్చాను డన్. మహతి సరిగ్గా ..... ఎయిటోక్లాక్‌కి ..... నీ పర్మినెంట్ హోటల్ రూంకి” అన్నాడు మూర్తి అతికష్టమైన పనిని అతి తేలిగ్గా సాధించుకొచ్చినవాడిలా.

“నిజంగా! నిజంగా!! ఒరేయ్ ..... చెప్పు ..... ఈజిట్ ట్రూ” ముద్దముద్దగా అడిగాడు మధుకర్.

“నిజం. ఈ గ్లాసుమీదొట్టు” మధుకర్ ముందున్న గ్లాసుని అందుకుని గబగబా ఫినిష్ చేసేసాడు.

“ఎట్లా మేనేజ్ చేశావురా” ఆసక్తిగా అడిగాడు మధుకర్.

“అది ఒక దేవరహస్యం. మనసుంటే సబ్‌వేలు ఎన్నో వుంటాయి. అలాంటివి నేను చెప్పేసేననుకో ..... నీలాంటి వాళ్ళకి నాలాంటి వాళ్ళ అవసరం వుండదు కదా.”

గబగబా మరో పెగ్గు తాగేశాడు.

“అయితే ..... మహతి లైఫ్ ..... ఇవాల్టితోసరి” కసిగా అనుకున్నాడు మధుకర్.

“ఒరేయ్ మధూ! ఫంక్షన్‌లో ఇలాగే ఉంటావా ..... ఇంటికెళ్ళి ట్రిమ్ముగా తయారై రా ..... జల్దీ”

అప్పటికి సరిగ్గా అయిదున్నరైంది. బిల్లిచ్చేసి ఇద్దరూ బయటకొచ్చారు.

“నిజంగా వస్తుందంటావా! అసలేమని చెప్పావురా” ఎక్సయిటింగ్‌గా మళ్ళీ అడిగాడు మధుకర్.

“ఒరేయ్ వస్తుంది అంతే. నోమోర్ క్వశ్చన్. ముందుగా రూంలో ఏమైనా అరేంజ్ చెయ్యాలా చెప్పు, ఆ ఏర్పాట్లు చూస్తాను”

“ఒక చాకు, ఒక ఫిస్టల్ ఎరేంజ్ చెయ్యి” అంటూ మారుతీ 1000 కార్ డోర్ తీస్తూ.

“ఇదేం శోభనం అనుకున్నావా ..... మిల్కూ, బ్రెడ్డూ, జామూ ఎరేంజ్ చెయ్యడానికి? పైన చెప్పిన మూడు ఏర్పాట్లు చెయ్యి. రేప్ కదా మహతికి పనికొస్తాయి” నిషా జోక్ హమేషాగా వేశాడు మధుకర్.

“అయితే ముహూర్తం టైం ఎయిట్ ఫిఫ్టీన్” స్టీరింగ్ దగ్గర కూర్చుంటూ స్వగతంలో అనుకున్నాడు.

“నువ్వెక్కడుంటావ్” అనడిగాడు మధుకర్ తిరిగి.

“బార్‌లో ఉంటాను. ఏం గొడవ కాకుండా మేనేజ్ చెయ్యి. నువ్వు చేస్తావులే. మరీ ఎదురు తిరిగితే చూద్దాం” ముందుకడుగేసాడు మూర్తి.

* * * *

సరిగ్గా ఏడున్నరయింది.

కౌంటర్‌లో 202 రూమ్ కీస్ తీసుకుని, టకటకా మెట్లెక్కి, రూం తలుపు తీసి లోనికెళ్ళింది ఆ అమ్మాయి.

అది డీలక్స్ రూం. చాలా పోష్‌గా వుంది. స్విచ్ వెయ్యగానే నైట్‌బల్బ్ వెలిగింది.

అద్దంలో తన రూపాన్ని చూసుకుని, హేండ్ బాగ్‌లోంచి లిప్‌స్టిక్ తీసుకుని పెదాలకు సుతారంగా అద్దుకుని మధుకర్‌ని తలచుకుంది ఆ అమ్మాయి.

* * * *

సరిగ్గా ఏడూ యాభైయిదు నిముషాలయింది.

త్రిలోక్ బార్ అండ్ రెస్టారెంట్‌లోంచి బయటకొచ్చిన మూర్తి, హోటల్ గేటు కారిడార్లోకి వచ్చిన రెండు నిముషాలకు ..... బ్లూ కలర్ మారుతీ కారొచ్చి, పార్కింగ్ ప్లేస్‌లో ఆగింది.

అందులోంచి దిగిన  మధుకర్ శోభనపు పెళ్ళికొడుకులా తయారయ్యాడు.

"వచ్చిందా" దిగగానే మొట్టమొదటి ప్రశ్న అదే.

"కీస్ తీసుకొని రూమ్ కెళ్ళిందని కౌంటర్‌లోని వ్యక్తి చెప్పాడు" హుషారుగా చెప్పాడు మూర్తి ఒక్కసారి.

మధుకర్ నరాల్లోకి స్వీట్‌నెస్. థర్మా మీటర్‌లోని పాదరసంలా ఎగజిమ్మింది.

"యూ స్టే హియర్. ఎక్కడికీ వెళ్ళకు" లిఫ్ట్ వేపు అడుగేశాడు మధుకర్.

"ఆగనయ్యా! మగడా! జరిగే ఆ శుభకార్యం ఎలాగూ జరుగుతుంది కానీ ..... ఒక పెగ్గేసుకొని వెళ్ళు ..... పర్‌ఫెక్టు రేప్‌కి ఆన్ ది రాక్స్ అవసరమన్నారు ..... ఎల్డర్స్ ..... "

"అయితే పద ..... " ఇద్దరూ బార్‌లోకి నడిచారు.

జానీ వాకర్ రెండు పెగ్గుల రా ..... అయిదు నిముషాల్లో బయటికొచ్చారు.

"ఓకె ..... ఆల్ ది బెస్ట్ ..... "

వడివడిగా లిఫ్ట్ వేపెళ్ళాడు మధుకర్. లిఫ్ట్‌డోర్ మూసుకోవడంతో మూర్తి మళ్ళీ బార్‌లోకి అడుగుపెట్టాడు.

ఆ రూమ్‌ని గత రెండేళ్ళుగా మెయిన్‌టైన్ చేస్తున్నాడు మధుకర్. అనఫీషియల్ జల్సాలు, సర్దాలు అన్నీ అక్కడె.

కానీ ఇవ్వాళ ..... ఆ రూం దగ్గర నిలబడిన మధుకర్ వంట్లో ఏదో తెలీని వేడి ..... నరాల్లో పెరుగుతున్న టెంపరేచర్ ..... తలకెక్కిన నిషా ..... రూపుదిద్దుకున్న కసి ..... వారగా ఉన్న డోర్ తీసుకుని లోపలకు అడుగుపెట్టి లాక్‌చేసి డ్రాయింగ్ రూమ్ దాటి బెడ్‌రూమ్‌లో కెళ్లాడు.

నైట్‌బల్బ్ బ్లూ కలర్‌లో గదంతా సెక్స్ వాసనలు విరజిమ్ముతున్నట్లుగా వుంది మధుకర్‌కి.

బెడ్‌వైపు చూసాడు.

కుర్తా పైజామాలో మహతి.

"ఇలా మనం కల్సుకోవడం ..... బాగుంది కదూ" దగ్గరగా నడుస్తూ అన్నాడు మధుకర్. ట్యూబ్‌లైట్ ఆన్ చెయ్యడానికి స్విచ్ మీద చెయ్యివేసాడు. వద్దన్నట్లుగా అతని చేతిమీద మహతి చెయ్యి!

మహతి చెయ్యి ఎంత మెత్తగా ఉంది ..... ! ఆ చేతిని అలా దగ్గరగా తనవేపు లాక్కుని, జూత్తుమీద చెయ్యివేసి, ఆమె పెదాల్ని తనవేపు తిప్పుకుంటున్నాడు మధుకర్.

ఆమె శిరోజాల్లోంచి వస్తున్న జాస్మిన్ హెయిర్ పెర్ఫ్యూమ్ మత్తువాసన ..... మధుకర్ హైఓల్టేజ్ వయస్సు విద్యుత్ ప్రవాహం పెదవుల్ని ముద్దు పెట్టుకోబోయి, ఏమాత్రం ప్రతిఘటన లేనందుకు, ఆశ్చర్యపోతూ .....

మొఖాన్ని పూర్తిగా తిప్పాడు.

ఆమె సుధారాణి ! మహతి కాదు.

మధుకర్ నరాల్లో అంతవరకూ ఎగజిమ్మిన కోరిక చప్పున అదృశ్యమైపోయింది.

తలకెక్కిన నిషాలో పెనుకోపపు శక్తినంతా కూడదీసుకొని చాచి కొట్టాడు మధుకర్. ఆ దెబ్బకు సుధారాణి పెద్ద కేకవేస్తూ బెడ్ మీద పడిపోయింది.

*　　　　　　*　　　　　　*　　　　　　*

గబగబా బార్లోకి వస్తున్న మధుకర్ని చూసి లేచాడు మూర్తి. దగ్గరకొచ్చిన మధుకర్ని ఏదో అడగబోతున్నంతలో మూర్తి దవడ వాచిపోయింది.

హైకిక్లో కోలాహలంగా వున్న బార్ ఒక్కసారిగా దవడదెబ్బకు సైలెంట్గా అయిపోయింది.

వాట్ హేపెండ్ ..... వాట్ హెపెండ్ ..... ఏం జరిగింది ..... ఏం జరిగింది ..... యహ్ క్యా హై ..... జీ ..... ఏ క్యా హైజీ ..... డ్రింకు గురూ ..... ఎక్కువయినట్టుంది.

రకరకాల వ్యాఖ్యానాలు .....

మూర్తికేం అర్థంకాలేదు. మధ్యాహ్నం నుంచి తాగుతున్న నిషా దిగిపోయింది.

"ఏం జరిగింది మధూ" తేరుకుంటూ అడిగాడు మూర్తి.

"వెళ్ళి చూడు ..... " అంతే మరేం మాట్లాడలేదు. చరచరా అక్కడ నుంచి బయటకొచ్చేసి కారెక్కి అసహనంతో దాన్ని ముందుకు దూకించాడు. అన్బేరబుల్ థింగ్. మూర్తిగాడు చీట్ చేశాడు.

సుధారాణిని, మూర్తిని షూట్ చేసేయ్యాల్సింది. తప్పుపని చేశాడు తను.

ఆ రాత్రి ఇంటి కెళ్ళలేదు మధుకర్. కమలాపురి కాలనీలో వున్న గెస్ట్హౌస్ కెళ్ళిపోయాడు.

అక్కడ మళ్ళీ బాటిల్ ఓపెన్ చేశాడు.

పెగ్గు పెగ్గుకీ మహతిమీద పెరుగుతున్న కసి మూలంగా ఆమెను ఎంత శాడిస్టిక్గా అవమానించాలో ఆలోచిస్తున్నాడు మధుకర్.

*　　　　　　*　　　　　　*　　　　　　*

"చీ- నా పరువంతా పోయింది. మహతికి ఫోన్ చేస్తానన్నది అబద్ధం కదూ" కోపంగా ప్రశ్నించాడు మూర్తి. తలూపింది సుధారాణి.

"ఎందుకిలా చేశావ్?" ఆ ప్రశ్నకు వెంటనే బదులివ్వలేదు సుధ.

"నిన్నే-" మూర్తి రెట్టించాడు.

"మహతి ఇవ్వాళ కాకపోతే, రేపయినా మధుకర్‌కి దొరుకుతుంది. కానీ ..... ఇలాంటి అవకాశం నాకు దొరకదు. ఐ లైక్ మధు. ఐ లవ్ ..... మధు. దీసీజ్ నాట్ చీటింగ్ ..... ప్లీజ్ అండర్‌స్టాండ్ మీ మూర్తి ప్లీజ్" మెల్లగా చెప్పింది సుధారాణి.

మూర్తిలో అంతవరకూ వున్న కోపం కొంత తగ్గింది.

"నా స్థానంలో వున్న అమ్మాయికి, నా స్థాయివాడు దొరుకుతాడు. నా స్థాయి వాడి దగ్గర పడుకోవడం, నాకేమిటి లాభం. నా స్టేటస్ పెరగాలంటే మధుకర్ లాంటి వాళ్ళు కావాలని కోరుకోవడంలో తప్పు లేదు కదూ?"

అవును తప్పులేదు.

డబ్బు కోసం, హోదాకోసం తను మధుకర్ లాంటి వాళ్ళతో స్నేహం చేస్తున్నాడు. ఈ రెండూ కలిసిన కోరికవల్ల సుధారాణి మధుకర్‌తో గడపాలను కుంది.

మూర్తికి సుధారాణి మీద అంతవరకూ వున్న దురభిప్రాయం చెరిగిపోయింది.

* * * *

ఆర్ట్స్ కాలేజీ, బృందావన్ గార్డెన్స్‌లా వుంది.

మెట్లమీద, చెట్లకింద, లాన్స్‌మీద , లైబ్రరీకి వెళ్ళే దారిలో, రోడ్డు కటూ ఇటూ వున్న మెట్లమీద.

స్టూడెంట్స్- రంగు రంగుల సీతాకోకచిలుకల్లా స్టూడెంట్స్.

"నువ్వో జోకు జోకరా" అన్నాడు సురేష్ నిధిదయాళ్‌తో.

“మన మహతిలాంటి ఓ బ్యూటీ క్వీన్ కారు తోలుతుంది ..... ” నిధిదయాళ్ మొదలుపెట్టాడు.

“ఒరే నీ భాష తగలెట్టా ..... కారు తోలడం ఏవిట్రా ..... ఎడ్లబండిని తొలినట్టు శుభ్రంగా కారు నడుపుతోంది అనచ్చుకదరా--”విజయ్ అన్నాడు. “మా జిల్లాలో అలాగే అంటారుకానీ, ముందు చెప్పింది విను. మహతి కారు తోలుతుందా! ఓ చౌరస్తాలో రెడ్ లైట్ వెలగడంతో కారాపింది. సిగ్నల్ కోసం వెయిట్ చేస్తోంది. అప్పటికే వెనకాముందు చాలా కార్లు వచ్చాయి. గ్రీన్ సిగ్నల్ యిచ్చారు. మహతి కారు ముందున్న కార్లన్నీ వెళ్ళిపోయాయి. ఆ సిగ్నల్ వేపు చూడని మహతి, స్టీరింగ్ మీద చేతులు పెట్టుకుని ఏదో ఆలోచిస్తోంది”

ఆ మహతి వెనక, ఓ గాభరా పెద్దమనిషున్నాడు. ముందు కారు సిగ్నల్ ఇచ్చినా వెళ్ళక పోవడంతో ఆయన గబుక్కున తన కార్లోంచి దిగి వెళ్ళి ఆ అమ్మాయి మొహంలోకి మొహంపెట్టి-

“ఏవమ్మా-నీకు నచ్చిన కలర్ వచ్చిందాకా, కారు కదపవా” అని అడిగాడు అరుస్తూ.

పొట్ట పట్టుకుని పడీపడీ నవ్వాడు ఆ జోక్కి.

అదే సమయంలో మహతి, ఆ పక్కన సుధారాణి - “హలో -- గుడ్మాణింగ్--” అందర్నీ విష్ చేసింది మహతి.

లైట్ గ్రీన్ డ్రెస్‌లో మహతి ప్రాణం పోసుకున్న ప్రకృతిలా వుంది.

“వాట్ ఫ్రెండ్- ఏంటీ- ఎడ్డీమర్ఫీ సిన్మా చూసొచ్చారా- జోకు లేసుకుంటున్నారు” అడిగింది వాళ్ళకు కొంచెం దూరంలో కూర్చుంటూ మహతి.

ఆ పక్కన సుధారాణి కళ్ళు మధుకర్ కోసం, మూర్తి కోసం వెతుకుతున్నాయి.

“కాదు మన సురేష్ సంపూర్ణ రామాయణం సిన్మాకెళ్ళాడట, అందులో జోక్స్ తలచుకుని” అన్నాడు నిధిదయాళ్.

"సంపూర్ణ రామాయణంలో జోక్సా ..... విచిత్రంగా చెప్తున్నారే" హేండ్‌కర్చీఫ్‌తో నుదుటిని అద్దుకుంటూ అంది మహతి.

"రామాయణంలో జోక్స్ వుండవా? రామాయణం బుక్‌లో వుండకపోవచ్చుగానీ, సిన్మాలో బోల్డు జోక్స్. ఫర్ ఎగ్జాంపుల్ -- ఒక జోక్ చెప్పనా" అన్నాడు సురేష్.

"చెప్పు జనకా" సుధారాణి ఆ మాట అనడంతో నవ్వింది మహతి.

"రామాయణంలో లాస్ట్‌సీన్ ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. రాముడు విష్ణుమూర్తిలా దర్శనమిస్తాడు. పది తలకాయలు, ఇరవై చేతులు, తలకాయలు బొమ్మలని అందరికీ తెల్సిపోతుంది అవునా. కానీ చేతుల్లో మాత్రం ఓ రెండు చేతులు కొంచెం కదులుతుంటాయి కారణం చెప్తారా?"

"ఏ వుంటుంది. ఆ వెనక నించున్న వ్యక్తికి దురదేసి వుంటుంది" సుధారాణి అంది.

మళ్ళీ నవ్వులు- ఆ టైమ్‌లో స్కాట్ బ్లూ కలర్ మారుతి ఒన్ థౌజండ్ కారు దూరంగా పోకచెట్టుకింద ఆగటంతో అందరి కళ్ళు అటువేపు తిరిగాయి.

బోంబేడైయింగ్ యాడ్ మోడల్లా అందులోంచి దిగాడు మధుకర్. అతని పక్కన మూర్తి. ఉదయాన్నే మూర్తి మధుకర్ దగ్గరకెళ్ళిపోయి, రాత్రి జరిగినదాన్ని వివరించి, తన తప్పేంలేదని చెప్పడంతో మధుకర్ కోపం చల్లబడింది.

మూర్తిలాంటి వాళ్ళని మధుకర్ లాంటి వాళ్ళు అంత సులభంగా వదులుకోరు.

తమ బలహీనతలకు అలాంటివాళ్ళ అవసరం చాలా వుంటుంది. అదో రకం ఫ్రెండ్‌షిప్.

"హే-హే-" మధుకర్‌ని చూడగానే విష్ చేస్తున్నట్టుగా అరిచారు లాన్‌లో కూర్చున్న ముగ్గురు మిత్రులూ. జవాబుగా స్టయిల్‌గా చెయ్యి ఊపుతూ వాళ్ళదగ్గర

కొచ్చాడు మధుకర్ - ఆ వెనక మూర్తి.

సుధారాణి తల దించుకుంది. మధుకర్ సుధారాణిని అసలు పట్టించుకోలేదు. మూర్తి విష్ చేద్దామనుకుని, ఆమె తలదించుకోవడంతో ఆ ప్రయత్నం విరమించాడు.

"క్లాసుల్లేవా? చిట్ చాట్ వేశారు" దయాళ్ భుజమ్మీద చెయ్యివేసుకొని కూర్చుంటూ అన్నాడు మధుకర్ .

"రిజిస్ట్రార్ సడన్‌డెత్- సో హాలిడే డిక్లేర్ చేసారు" చెప్పాడు సురేష్.

"రిజిస్ట్రార్ చనిపోయాడా ..... పాపం ఆయనెలా వుంటాడోకూడా మనకు తెలీదుకదా" సంతాపాన్ని అభినయించాడు మధుకర్.

"చచ్చిపోయిన వాళ్ళమీద ఇడియట్స్ మాత్రమే జోక్స్ వేస్తారు" సుధారాణి వేపు తిరిగి అంది మహతి.

"మహతీ! డోంట్ లూజ్ యువర్ టంగ్" కోపంగా అన్నాడు మధుకర్.

"నీతో నేనేం అనలేదు. ఆ విషయం తెల్సుకోమని చెప్పవే ..... " సుధతో అంది మహతి.

వళ్ళు ఉడికిపోయింది మధుకర్‌కి-- యింకా పూర్తిగా రాత్రి హాంగోవర్ దిగలేదు.

"నాకు కోపం తెప్పించకు మహతి ..... నన్ను డిస్టర్బ్ చేస్తే ఎవరి నైనా నేను వదలను. ఆ విషయం తెల్చుకుని మాట్లాడు ..... " పాకెట్‌లోంచి సిగరెట్ తీస్తూ అన్నాడు మధుకర్ .

"పెద్ద హీమాన్ దిగాడండీ ..... అందరూ చేతులు కట్టుకుని సలామ్ చెయ్యండి బాబూ ..... " వెక్కిరిస్తూ అంది మహతి. ఆ వెక్కిరింతకు అందరికి నవ్వొచ్చింది.

“మహతీ ..... లిమిట్స్. .  దాటుతున్నావ్ ..... నీకే నష్టం ..... ” రోషంతో హెచ్చరించాడు మధుకర్.

“ఏం ఎందుకలా అరుస్తావ్ ..... నేనేం నీ పెళ్ళాన్ననుకున్నావా? అరిచే కుక్క కరవదు ..... ఆ విషయం మనుషులకే కాదు ..... కుక్కలకు కూడా తెల్సు ..... కదే ..... సుధా ..... కావలిస్తే దయాళ్‌ని అడుగు ..... ” ఇంకా వేడెక్కించింది మధుకర్‌ని.